ఉద్యమకారులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుంది

రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి

పెద్దపల్లి స్టాఫ్ రిపోర్టర్, జూన్ - 06, ఇంద్రప్రభ :తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి మాట్లాడుతూ... ఉద్యమకారులకు న్యాయం జరిగే వరకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమకారులను ఏకం చేస్తూ అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు ఉద్యమకారుల కమిటీ ఏర్పాటు చేసిన తర్వాత కొన్ని రాజకీయ కుట్రలు మొదలయ్యాయని ఆరోపించారు. తెలంగాణ ప్రకటన అనంతరం జీఏసీలో పనిచేసిన కొంతమంది నాయకులు గత ప్రభుత్వ కాలంలో పదవులు, లబ్దులు పొందుతూ ఉద్యమకారుల సమస్యలను విస్మరించారని విమర్శించారు. గత తొమ్మిది సంవత్సరాలుగా ఉద్యమకారుల హక్కుల కోసం ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించని వారు ఇప్పుడు మళ్లీ తెరపైకి వచ్చి కమిటీలపై పెత్తనం చేయాలని చూస్తున్నారని అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మాత్రం 2018 నుంచి రాష్ట్రవ్యాప్తంగా తిరుగుతూ ఉద్యమకారుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తోందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఉద్యమకారుల అంశాలు చేర్చేందుకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కీలక పాత్ర పోషించిందని తెలిపారు. అలాగే ఉద్యమకారులను గుర్తించేందుకు కీకే కమిటీ ఏర్పాటు చేయాలంటూ పలు కార్యక్రమాల ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చిందన్నారు. జీఏసీపై తమకు గౌరవం ఉందని, కానీ ఉద్యమకారుల కమిటీలో కొందరు అధిపత్యం చెలాయించే ప్రయత్నాలు చేస్తే సహించబోమని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం, కమిటీ సభ్యులు నిజమైన ఉద్యమకారులను గుర్తించి వారికి న్యాయం చేయాలని కోరారు.

అమ్మ పేరుతో ఒక మొక్క

ఇంద్ర ప్రభ రాయికల్ జూన్ 6 ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి 12 సంవత్సరాల సుపరిపాలన అందించిన సందర్భంగా పర్యావరణ దినోత్సవం రోజు పురస్కరించుకొని నరేంద్ర మోడీ పిలుపుమేరకు మరియు జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు పిలుపుమేరకు అమ్మ పేరుతో ఒక మొక్క అనే కార్యక్రమాన్ని రాయికల్ పట్టణంలోని 10 వ వార్డులో 29 వ బూత్ లోని స్థానిక మార్కండేయ దేవాలయంలో మొక్కలు నాటిన బిజెపి నాయకులు ఈకార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు సామల సతీష్, 29వ బూత్ అధ్యక్షులు ఆడెపు రాజేష్, శక్తి కేంద్ర ఛార్జి సింగని సతీష్ , బీజేవైఎం నాయకులు బూర్ల గోపి,బొడుగం తిరుపతి,తదితరులు పాల్గొన్నారు

చెత్తను నాలుగు రకాలుగా వేరు చేయాలి

పారిశుధ్య వాహనాలకు అప్పగించాలి

ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు పెంచాలి

జల వనరులు సంరక్షించాలి

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా తంగళ్లపల్లి

మండలం రామన్నపల్లిలో ప్రత్యేక గ్రామ సభ నిర్వహణ

తంగళ్లపల్లి , జూన్ - 06, ఇంద్రప్రభ ప్రతి ఇంటిలో చెత్తను నాలుగు రకాలుగా వేరు చేయాలని, పారిశుధ్య వాహనాలకు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా తంగళ్లపల్లి మండలం రామన్నపల్లి గ్రామంలోని ప్రగతి ప్రాంగణంలో శనివారం నిర్వహించిన ప్రత్యేక గ్రామసభకు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వర్షాలకు సన్నద్ధత, పంటల మార్పిడి, వ్యవసాయ, బడి బాట, ఘన వ్యర్థాల నిర్వహణ, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ, పారిశుద్ధ్యం, వన మహోత్సవం, జల సంరక్షణ, మహిళల రక్షణ, షి టీమ్, భరోసా కేంద్రం తదితర అంశాలపై గ్రామ ప్రజలతో సుదీర్ఘంగా చర్చించి అవగాహన కల్పించారు.గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి నాలుగు చెత్త బట్టలు పంపిణీ చేయాలని, బట్ట సంచులు ఇవ్వాలని, గ్రామంలో స్టీల్ బ్యాంక్ ఏర్పాటు చేసి.. స్టీల్ ప్లేట్స్, గ్లాసులు, జగ్గులు ఇవ్వాలని ప్రతి వేడుకలకు ఇవ్వాలని ప్రతిపాదనలు చేశారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ .. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కింద 10 థీమ్స్ లతో 10 శాఖల ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని వెల్లడించారు. వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రభుత్వ పథకాలు, సంక్షేమ అభివృద్ధి పనులు ప్రజల్లోకి తీసుకువెళ్లడం, సంపూర్ణ అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. వర్షాకాలానికి ముందే గ్రామాల్లోని డ్రైనేజీలు శుభ్రం చేయించాలని తెలిపారు. డ్రైనేజీల్లో ప్లాస్టిక్, బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేయవద్దని కోరారు. ఘన వ్యర్థాల నిర్వహణ -2026 పై ప్రజలు కచ్చితంగా అవగాహన కలిగి ఉండాలని, చెత్తను నాలుగు రకాలుగా వేరు చేయాలని సూచించారు. తడి, పొడి, సానిటరీ, ప్రత్యేక చెత్త గా వేరు చేసి గ్రామ పంచాయతీ వాహనానికి అందించాలని సూచించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్వహణపై అవగాహన పొందాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలో గ్రామస్థులను సెగ్రిగేషన్ షెడ్డుకు తీసుకు వెళ్లాలని సూచించారు. నీటి ట్యాంకులను నెలకు మూడు సార్లు బ్లీచింగ్ తో సిబ్బంది శుభ్రం చేయాలని ఆదేశించారు. ఎల్ నినో ప్రభావం దృష్ట్యా పంటలు సాగు చేసేముందు వ్యవసాయ అధికారులను సంప్రదించి, ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తే ఇబ్బందులు ఉండవని వివరించారు. ఆయిల్ పామ్, నన్న వడ్ల, కూరగాయలు, పప్పు ధాన్యాలు తదితర లాభదాయక పంటలను సాగు చేయడానికి రైతులు ముందుకు రావాలని సూచించారు. ఆయిల్ పామ్ కు సంబంధించి సిద్దిపేట జిల్లా నర్మెట లో పరిశ్రమ ఉందని, పండించిన దిగుబడిని పరిశ్రమకు తీసుకువెళ్ళడానికి దూర భారం కూడా లేదని గుర్తు చేశారు. పంట మార్పిడి చేయకపోతే నేల సారం తగ్గుతుందనే విషయాన్ని రైతులు గమనించాలని పేర్కొన్నారు.ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా ఇంటింటికీ వచ్చి వివరాలు సేకరించే బీఎల్ఓలకు ప్రజలు సహకరించాలని సూచించారు. కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఈ నెల 25 వ తేదీ నుంచి కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యమన్నారు. గుర్తింపు కార్డులు చూపించి మ్యాపింగ్ ప్రక్రియకు సహకరించాలని కోరారు.బడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థుల నమోదు శాతం పెంచాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు పంపించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో ప్రభుత్వం అనేక మౌలిక సదుపాయాలు కల్పిస్తుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. జల వనరులు సంరక్షించాలని, ఇంకుడు గుంతలు శుభ్రం చేసి సిద్ధంగా ఉంచాలని, చెరువులు, గ్రామంలోని ఇంకుడు గుంతలు, పామ్ పాండ్ లు సిద్ధంగా ఉంచాలని పిలుపు నిచ్చారు. దీంతో భూగర్భ జలాలు వృద్ధి చెందుతాయని తెలిపారు. ఈ నెల 1వ తేదీన జిల్లా వ్యాప్తంగా 2720 ఇందిరమ్మ ఇండ్లకు గృహ ప్రవేశాలు చేశామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేయడంలో రాష్ట్రంలో జిల్లా రెండో స్థానంలో ఉందని వెల్లడించారు. కార్యక్రమంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి షరీఫుద్దిన్, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అశ్వల్ బేగం, ఉద్యానవన శాఖ అధికారి శరత్, డిప్యూటీ తహసీల్దార్ మురళీకృష్ణ, సర్పంచ్ జ్యోతి, మిషన్ భగీరథ, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వన్యప్రాణులు, పక్షుల సంరక్షణలో

ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకం

అటవీ రేంజ్ అధికారి ఎం. వినయ్ నాయక్

పెద్దపల్లి స్టాఫ్ రిపోర్టర్ రవీందర్, జూన్-06, ఇంద్రప్రభ :ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమాల్లో భాగంగా వన్యప్రాణులు, పక్షుల సంరక్షణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని మంథని అటవీ రేంజ్ అధికారి ఎం. వినయ్ నాయక్ అన్నారు.శనివారం పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని పారుపల్లి గ్రామ పరిధిలో మైదంబండ బీట్, జీగంపేట సెక్షన్‌లో ఉన్న పారుపల్లి పెద్ద చెరువు వద్ద "బర్డ్ వాక్స్ అండ్ వైల్డ్ లైఫ్ అవేరెనెస్" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యువతకు అడవుల్లో నివసించే వివిధ రకాల పక్షులు, వన్యప్రాణులు, జీవ వైవిధ్యం ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మంథని అటవీ రేంజ్ అధికారి ఎం. వినయ్ నాయక్ మాట్లాడుతూ, ప్రకృతి సమతుల్యతను కాపాడడంలో పక్షులు, వన్యప్రాణులు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. జీవ వైవిధ్య పరిరక్షణ ద్వారా భావితరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించవచ్చని పేర్కొన్నారు. అడవులు, చెరువులు, సహజ వనరుల సంరక్షణలో ప్రజల భాగస్వామ్యం అవసరమన్నారు.కార్యక్రమంలో భాగంగా బర్డ్ వాచింగ్, బ్రీడింగ్, పర్యావరణ పరిరక్షణ, వన్యప్రాణుల సంరక్షణ అంశాలపై ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు.పారుపల్లి గ్రామ సర్పంచ్ చొప్పరి సంపత్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రకృతి సంపద పరిరక్షణకు ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారి జె. తిరుపతి, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ఎస్.కే. నసీరా పర్వీన్ (జీగంపేట), ఎన్.డి. రహమతుల్లా, ఎం. అమీర్‌ఖాన్, ఫారెస్ట్ బీట్ అధికారులు ఎస్. మేఘరాజ్, టి. రామ్‌సింగ్, ఎ. మాధురి, పి. రంజిత, బయోలజిస్ట్ చంద్రకాంత్, పారుపల్లి గ్రామ సర్పంచ్ చొప్పరి సంపత్, పోతారం, పారుపల్లి గ్రామాల ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, యువతతో పాటు మొత్తం 48 మంది పాల్గొన్నారు.

బడిబాట

ఇంద్ర ప్రభ రాయికల్ జూన్ 6 బడిబాట లో భాగంగా రాజానగరం ఉపాధి పనులవద్దకు వెళ్లి మన ప్రభుత్వ పాఠశాలకు మీ పిల్లలను పంపండి వారి ఉన్నత భవిష్యత్ మన ప్రభుత్వ పాఠశాలలో జరుగుతుంది అని ఆలూరు గ్రామ సర్పంచ్ నల్లాల స్వామి ఆధ్వర్యంలో ఆలూరు జిల్లా పరిషత్ ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థులకు క్రమశిక్షణతో , విద్యాబోధన.ప్రభుత్వం పిల్లలకు కల్పిస్తున్న ఉచిత పుస్తకాలు, నోటుబుక్స్, అల్పాహారం, గుడ్డుతో కూడిన మధ్యాహ్న భోజనం,రెండు జతల దుస్తులు, అనుభవం ఉన్న ఉపాధ్యాయులు గ్రామస్థుల పర్యవేక్షణ అని వివరించారు.ఈ కార్యక్రమం లో ఓఉపాధ్యాయ ప్రధాన ఉపాధ్యాయులు భీమనాథని లక్ష్మణ్, రమేష్, నరహరి, మాజీ సర్పంచ్ మెర్గొంద రాంరెడ్డి, రాజానగరం కార్యదర్శి రాజకుమార్,టాపా రాజేందర్,నర్సారెడ్డి, నల్లాల శేఖర్ పాల్గొన్నారు.

ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక

ఇంద్ర ప్రభ రాయికల్ జూన్ 6 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక - 99రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమములో భాగంగా ఈ రోజు అనగా తేది: 06.06.2026 రోజున పట్టణమములోని 4వ వార్డులో ప్రత్యేక వార్డు సభ నిర్వహించనైనది.ఇట్టి కార్యక్రమములో మున్సిపల్ కమీషనర్ శ్రీ టి. మనోహర్ గారు , 4వ వార్డు కౌన్సిలర్/వైస్ చైర్ పర్సన్ శ్రీమతి తురుగ సౌజన్య గారు మాట్లాడుతూ వ్యర్థాల నిర్వహణ, వర్షాల సన్నద్ధతకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళిక, "జల సంచయ్ - జన్ భగిదరి' పథకం కింద వర్షపు నీటి సంరక్షణ నిర్మాణాల ఏర్పాటు, సురక్షిత తాగునీటి సరఫరా మరియు నిర్వహణ, వనమహోత్సవం కింద మొక్కల పెంపకం, పర్యావరణ పరిరక్షణ కార్యకలాపాలు, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎ×ఎ=) మరియు వివత్తు నిర్వహణ-భద్రత అంశాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడమైనది. సంబంధిత వార్డులలో ఉన్న సమస్యల గురించి వైస్ చైర్ పర్సన్ గారి సమక్షంలో చర్చించి ప్రజల నుండి సలహాలు సూచనలు తీసుకోనైనది. మరియు ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించనైనది.

నిబంధనలకు విరుద్ధంగా రెండు పేర్లతో

నడిపిస్తున్న పాఠశాలను సీజ్ చేయాలి

యాజమాన్యంపై క్రిమినల్ కేసులు

నమోదు చేయాలి

ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో

డీఈఓ కి వినతిపత్రం అందజేత

వేములవాడ, జూన్ 6, ఇంద్రప్రభ : ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీల ఆధ్వర్యంలో శనివారం రోజున జిల్లా విద్యాధికారి కి వేములవాడ పట్టణంలోని విశ్వభారతి పాఠశాల నిబంధనలకు విరుద్ధంగా రెండు పేర్లతో నడిపిస్తున్నారని వినతిపత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గాంతుల మహేష్ మాట్లాడుతూ విశ్వభారతి పాఠశాల యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా రెండు పేర్లతో నడిపిస్తున్నారని విశ్వ భారతి గా ఉన్న పాఠశాలను విశ్వభారత్ అని ఫ్లెక్సీ మరియు కరపత్రాలు ముద్రించారని తెలిపారు గతంలోనే పాఠశాల నిబంధనలకు విరుద్ధంగా ఉందని విద్యాశాఖ అధికారులకు తెలియజేసిన పట్టించుకోలేదని అన్నారు వెంటనే విద్యాశాఖ అధికారులు పాఠశాలకు వెళ్లి సందర్భంగి పాఠశాల సంబంధిత పత్రాలు తనిఖీ చేయాలని , లేనియెడల విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పాఠశాల ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు రెండు పేర్లు పెడుతూ విద్యార్థులను, తల్లిదండ్రులను ,విద్యాశాఖ అధికారులను మోసం చేస్తున్న యాజమాన్యంపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అన్నారు.

లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి

చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

హుజురాబాద్ జూన్ 06 ఇంద్రప్రభ: హుజురాబాద్ నియోజకవర్గ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హుజురాబాద్ మండలశీ లోని లబ్ధిదారుల ఇంట్లకు నేరుగా (జమీ=ఖీ) చెక్కులను అందజేశారు. హుజురాబాద్ మండలంలోని కాట్రపల్లి, పెద్దపాపయ్యపల్లి, కందుగుల, ధర్మరాజుపల్లి, జూపాక, చెల్పూర్, రంగాపూర్, పోతిరెడ్డిపేట గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు జమీ=ఖీ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ అవద సమయంలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు జమీ=ఖీ ఎంతో అండగా నిలుస్తోందని అన్నారు. ప్రజలకు అవసరమైన ప్రతి సంక్షేమ పథకం అందేలా నిరంతరం కృషి చేస్తున్నామని, నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని పేర్కొన్నారు. లబ్ధిదారులు తమకు ఆర్థిక సహాయం అందించినందుకు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎఫ్ సి కార్పొరేషన్ చెర్మన్ బండ శ్రీనివాస్, గ్రూజూ కౌండల్ రెడ్డి, మాజీ పీఠా సురేందర్ రెడ్డి, పార్టీ నాయకులు, సర్పంచ్, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న మాజీ కార్పొరేటర్.

ఇంద్రప్రభ, కూకట్ పల్లి, జూన్ 06 : హస్నత్ పెట్ ఎస్సీ బస్తి నివాసులు ఆశా వర్కర్ ఆకుల స్వప్న భర్త ఆకుల కృష్ణ కొన్ని రోజుల క్రితం కౌకూర్ చెరువులో ఈతకు వెళ్లి చనిపోయినారు. ఓల్డ్ బోయిన్ పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ వారి నివాసానికి వెళ్లి పరామర్శించి, మృతుడి ఇద్దరి పిల్లలను పదో తరగతి వరకు అయ్యే ఖర్చులన్నీ తానే చదివిస్తానని కార్పొరేటర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గద్దం నర్సింగ్ రావు, బుర్రి యాదగిరి, మట్టేపల్లి యాదవ్, చందు యాదవ్, ఏఎన్ఎం సంధ్యారాణి, ఆశా వర్కర్స్ సుమలత, సరిత, ఉమారాణి, మాధురి, గంగామణి, పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పాలనలో పోడు రైతులకు అన్యాయం

మాజీ ఎంపీ వినోద్ కుమార్

కరీంనగర్ జూన్ 06 ఇంద్రప్రభ: బీఆర్ఎస్ పాలనలో పోడు రైతులకు అన్యాయం జరిగిందని మాజీ ఎంపీ వినోద్ కుమార్ అన్నారు. శనివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో పోడు రైతులకు పట్టాలు పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోడు రైతులకు పట్టాలు ఇవ్వకుండా అన్యాయం చేసారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పాల్గొన్నారు.